# వాస్తవాలను కప్పేసిన
# వాసవి నిర్మాణ సంస్థ



**కూకట్పల్లి:** ఎవరు ఏమనుకున్నా మాకేం సిగ్గు అన్న చందంగా తయారైంది బడా నిర్మాణ సంస్థల తీరు. జల కలతో కళకళలాడిన జలాశయాలు, తాగు, సాగు నీరును అందించిన వందల ఎకరాల చెరువులు రియల్ ఎస్టేట్ మాఫియా చేతిలో చిక్కుకుని కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. కూకట్పల్లి నియోజకవర్గం పరిధికి చెందిన గొలుసు కట్టు చెరువులలోని రెండు చెరువు బంధాన్ని తెంపి యథేచ్ఛగా రియల్ వ్యాపారానికి శ్రీకారం చుట్టింది బడా నిర్మాణ సంస్థ అయిన వాసవి. కూకట్పల్లి మండల పరిధిలోని కాముని చెరువు, మైసమ్మ చెరువులను కలుపుతూ ఉన్న నాలాను మాయం చేశారు. మైసమ్మ చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో యథేచ్ఛగా నిర్మాణాలను చేపడుతున్నారు. ఇదిలా ఉండగా వాసవి గ్రూప్కు జీహెచ్ఎంసీ నుంచి పొందిన అనుమతి పత్రంలో ఉన్న సర్వే నంబర్లు ఇప్పటికి వ్యవసాయ భూమిగానే ధరణి పోర్టల్లో దర్శనమిస్తున్నాయి. వ్యవసాయం నుంచి వ్యవసాయేతర భూమిగా బదిలి చేసుకోకుండానే గత పాలకులు 3 సెల్లార్లు, గ్రౌండ్ ఫ్లోర్, 29 అంతస్థుల 9 బ్లాక్లతో భారి నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. పూర్తిగా వాటర్ బాడీలో వాసవి నిర్మాణ సంస్థ తమ టవర్లను నిర్మాణం చేపడుతుందని ఇప్పటికే పలువురు జీహెచ్ఎంసీ తో పాటు, హైడ్రా కమిషనర్ రంగనాథ్కు ఫిర్యాదు చేశారు. చెరువును మింగేస్తున్న వాసవి నిర్మాణ సంస్థకే చెరువు సుందరీకరణ పనులను గత పాలకులు అప్పగించడం గమనార్హం.

**దొంగకు తాళం చెవి**

మైసమ్మ చెరువు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపడుతున్న బడా నిర్మాణ సంస్థ అయిన వాసవి గ్రూప్ నిర్మాణ సంస్థకు జీహెచ్ఎంసీ అధికారులు మైసమ్మ చెరువు సుందరీకరణ పనులను కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద అప్పగించారు. రెండు ఏండ్ల పాటు చెరువు సుందరీకరణ, నిర్వహణ బాధ్యతలు చేపట్టే విధంగా జీహెచ్ఎంసీ, వాసవి గ్రూప్ సంస్థల మధ్య 2024, జులై 11వ తేదిన ఎంవోయూ జరిగింది. చెరువు సుందరీకరణ, నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తే గడువు పొడగించబడుతుందన్న షరతులతో కూడిన ఒప్పందం కుదిరింది.

**లేక్ వీవ్ పేరుతో విక్రయాలు**

చెరువు సుందరీకరణ పేరుతో కొంత మొత్తం ఖర్చు చేసి చెరువును సుందరీకరించేందుకు ముందుకు వచ్చిన వాసవి నిర్మాణ సంస్థ తమ ఫ్లాట్లను లేక్ వీవ్ పేరుతో విక్రయాలు చేపడుతుంది. చెరువులను చెరబడుతున్న బడా నిర్మాణ సంస్థలే మిగిలి ఉన్న చెరువును సీఎస్ఆర్ కింద సుందరీకరంచి పక్కనే చెరువు ఉంది అంటు బ్రోచర్లను ప్రింట్ చేసుకుని తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా నిర్వహించుకునేందుకు జీహెచ్ఎంసీ అండగా ఉంది అనడంలో అతిశయోక్తి లేదు.

**గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వ భూమిని వేలం వేసిన గత పాలకులు**

మూసాపేట్ గ్రామం పరిధిలోని మైసమ్మ చెరువు, కాముని చెరువు మధ్యలో కాముని చెరువు అలుగుకు ఆనుకుని సర్వేనెంబర్ 75 లో ఉన్న 1.27 ఎకరాల ప్రభుత్వ భూమి గత బీఆర్ఎస్ హయాంలో వేలం వేశారు. సదరు భూమినిరూ. 75 వేలకు గజం లెక్కన వాసవి నిర్మాణ సంస్థ చేజిక్కించుకుంది. పక్కనే ఉన్న ప్రైవేటు సర్వే నంబర్లలో వాసవి నిర్మాణ సంస్థ తమ వెంచర్ను నిర్మాణ పనులను చేపడుతుంది. ఇదిలా ఉండగా వాసవి నిర్మాణ సంస్థ చేపడుతున్న ప్రైవేటు సర్వే నెంబర్లో ఇప్పటికి ధరణిలో వ్యవసాయ భూమిగానే దర్శనమిస్తుంది. భూమి బదిలి కాకముందే నిర్మాణ పనులు చక చక కొనసాగుతున్నాయంటే అధికారులు ఏ రేంజిలో వారికి వంత పాడుతున్నారో ఇట్టే అర్థం అవుతుంది.

# ప్రజలకు దీపావళి
# పండుగ శుభాకాంక్షలు

❑ **శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ గాంధీ**

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30:** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు దీపావళి పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చీకటిని పారదోలి వెలుగు నిచ్చే దీపావళి పర్వదినం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాక్షించారు. దీపావళి దివ్యకాంతుల వేళ అష్టలక్ష్ములు మీ గృహములలో నెలవై సుఖసంతోషాలను ఎల్లవేళలా ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియచేశారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవే భారతీయ పండుగలు అని పేర్కొన్నారు. ఆనందోత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి అని తెలిపారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి అని, నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరునాడు ఆనందంతో ప్రజలు దీపావళి చేసుకుంటారని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియజేశారు. లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీ సమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య దీపావళిని జరుపుకున్నారని



అన్నారు. చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. పటాకులు పేల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.




# సమగ్రాభివృద్ధే లక్ష్యంగా
# ఇంటింటి సర్వే

❑ **నవంబరు 5 నుంచి ఇంటింటికీ ఎన్యుమరేటర్లు**

❑ **జిరాక్స్ కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదు**

❑ **శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించ తలపెట్టిన సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. జోనల్ మీటింగ్ హాలులో బుధవారం ఎన్యుమరేటర్లతో జడ్సీ సమావేశం నిర్వహించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణనపై క్షేత్రస్థాయిలో నవంబరు 5 నుండి 20 తేదీ వరకు సర్వే కొనసాగుతుందని తెలిపారు. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సర్వేను నిర్వహిస్తున్నదని ఇంటింటికి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి వివరాలను అందచేయాలని కోరారు. నవంబరు 5-20వ తేదీ వరకు జోన్ వ్యాప్తంగా 1,73,066 నివాసాలలో సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ జోన్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో మొత్తం 2211 ఎన్యుమరేటర్లు ఈ సర్వేను చేపట్టి ప్రతి ఇంటి నుంచి పలు వివరాలను సేకరిస్తారన్నారు. ఇందుకు గాను నవంబర్ 1 నుంచి 4వ తేదీ వరకు ఎన్యుమరేటర్లకు సమగ్ర శిక్షణను అందించి 5వ తేదీ నుంచి తాము అందించిన ఫార్మాట్ ద్వారా ఇంటి వద్ద వివరాల నమోదు చేపట్టాలని జడ్సీ సూచించారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డు సహా ఇతర పత్రాలను ప్రజలు సిద్ధంగా ఉంచుకోవాలని, ఎన్యుమరేటర్లకు సమాచారం మాత్రమే ఇవ్వాలని, ఎటువంటి జిరాక్సు కాపీలు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఒక్కో ఎన్యుమరేటరు 150 ఇండ్ల నుంచి వివరాలను సేకరించాలని, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక పర్యవేక్షకుడు ఉంటారని, వారి క్షేత్రస్థాయి వివరాల సేకరణ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిపైనా సర్వే స్టిక్కర్ను అతికించాలని, సర్వే పూర్తయిన అనంతరం 25వ తేదీలోగా సేకరించిన వివరాలను ఆన్లైన్ చేసే ప్రక్రియను నిర్వహించాలన్నారు. తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేసి సమగ్రమైన వివరాలను సేకరించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.ముకుంద్ రెడ్డి, ఇతర అధికారులు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.




# జిమ్నాస్టిక్స్‌లో బంగారు పతకాల పంట పండిస్తున్న ఆరేళ్ల బుడుతడు గురుశరన్ ఆర్

## అత్యంత చిన్న వయసు పిల్లల్ని కూడా చక్కని తర్ఫీదుతో స్వర్ణ విజేతలుగా నిలబెడుతున్న డా. కె విజయ్ పాల్ రెడ్డి



వి.జె జిమ్నాస్టిక్స్ కోచ్



డా. కే విజయ పాల్ రెడ్డి

**హైదరాబాద్ 30, అక్టోబర్ (నవభూమి):** ఇటీవల నగరంలోని మియాపూర్ లో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జిమ్నాస్టిక్స్ కాంపిటీషన్ మీట్ లో అండర్ –7 బాలుర కేటగిరిలో కాప్రా సీఎఎల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి (6 సంవత్సరాల) గురు శరన్ ఆర్, పాల్గొని స్వర్ణ విజేతగా నిలిచారు. గురు శరన్ మియాపూర్ లోని రాష్ట్రస్థాయి మీట్ లో పాల్గొన్న ఫ్లోర్ అండ్ టేబుల్ వాల్ట్ విభాగాలలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. గత మూడేళ్లుగా వివిధ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న గురు శరన్ ఇప్పటికే ఫ్లోర్ విభాగంలో 8 గోల్డ్ మెడల్స్, టేబుల్ వాల్ట్ విభాగంలో నాలుగు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకుని మొత్తం 12 గోల్డ్ మెడల్స్ తో బంగారు విజేతగా మెరుపులు మెరిపించాడు.తల్లి వినీత ఆర్, తండ్రి రాజ శేఖర్ ఎస్ ఈ సందర్భంగా తమ కుమారుడు అతి చిన్న వయసులోనే బంగారు పతకాల పంట పండించడానికి కారణం అబ్బాయిని తన సొంత బిడ్డలా చూస్తూ చక్కని తర్ఫీదును అందజేసిన జిమ్నాస్టిక్స్ నేషనల్ కోచ్, వి.జే జిమ్నాస్టిక్స్, డా. కె విజయ్ పాల్ రెడ్డి దే అని కోచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్లంపేట్ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి: బిజెపి నాయకులు ఎంబరి ఆంజనేయులు

## ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు గేటు తొలగించాలి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30:(నవభూమి ప్రతినిధి)** బాచుపల్లి నుండి మల్లంపేట్ వరకు ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది . ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నుండి బాచుపల్లి వరకు ట్రాఫిక్ బాధలు ప్రజలకు చాలా ఇబ్బంది పడుతున్నారు అంబులెన్స్ వెళ్లే పేషెంట్లకు ఎవరైనా మల్లంపేట గ్రామానికి రావాలనుకుంటే రెండు గంటల సమయం పడుతుంది. దయచేసి నిన్న ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు గేటు తొలిగేయడం జరిగింది రేపు నిజాంపేట్ కార్పొరేషన్ కమిషనర్ ను ట్రాఫిక్ తెలుసుకోవడానికి రావాలనీ కోరారు. ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు అయినచో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు దయచేసి సంబంధిత అధికారులు వెంబడే ఓల్డ్ హైదరాబాద్ రోడ్డుని చేయగలరని మల్లంపేట గ్రామ ప్రజల తరఫున బిజెపి నాయకులు వెంబడి ఆంజనేయులు కోరారు.





# నూతన కాన్సిట్యూషన్ క్లబ్ నిర్మాణంపై సమావేశం







**హైదరాబాద్., అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి** గౌరవ శాసనసభ్యుల, శాసనమండలి సభ్యుల మాజీ సభ్యుల సౌకర్యార్థం నూతన కాన్సిట్యూషన్ క్లబ్ నిర్మాణంపై శాసనసభ భవనంలోని సభాపతి ఛాంబర్ లో సమీక్ష సమావేశం. పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు , డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, పర్యాటక శాఖ యండి ప్రకాష్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ అధికారులు. ఆదర్శ్ నగర్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ స్థలం కాన్సిట్యూషన్ క్లబ్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. త్వరితగతిన డిజైన్లు రూపొందించాలని శాఖ అధికారులను ఆదేశించిన స్పీకర్ , చైర్మన్ , మంత్రులు. రాజస్థాన్, ఢిల్లీ లలోని కాన్సిట్యూషన్ క్లబ్ ల పనితీరును పరిశీలించి రిపోర్టు తయారు చేయాలని లేజిస్లేచర్ సెక్రటరీ కి సూచించిన ఉప ముఖ్యమంత్రి భట్టి మంత్రి శ్రీధర్ బాబు . కాన్సిట్యూషన్ క్లబ్ ను సొసైటీగా రిజిస్ట్రేషన్ చేయాలని లేజిస్లేచర్ సెక్రటరీ ని ఆదేశించిన ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రి శ్రీధర్ బాబు సభ్యులకు అన్ని వసతులు, సౌకర్యాలు ఉంటూ తెలంగాణ కాన్సిట్యూషన్ క్లబ్ దేశంలో ఒక మోడల్ గా ఉండే విదంగా ఆర్కిటెక్చర్ సంస్థల ద్వారా డిజైన్లు రూపొందించాలని సూచించిన స్పీకర్ ప్రసాద్ కుమార్

# విశ్వబ్రాహ్మణులు కాదు..విశ్వకర్మలుగా గుర్తించండి

■ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనోమయ సంఘం విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి–** దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలలో కేంద్ర వర్గీకరణను అనుసరించి తమ జాతి వారు కేంద్ర జాబితాలో విశ్వకర్మలుగా పేర్కొనబడ్డారని తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘము అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలలో విశ్వకర్మలు గా ఉన్న తమ జాతి వారు రెండు తెలుగు రాష్ట్రాలలో విశ్వబ్రాహ్మణులుగా పిలవబడుతున్నారని దీనివలన తమ జాతికి తీవ్ర అన్యాయం జరుగుతున్నందున కేంద్ర వర్గీకరణను అనుసరించి తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సమగ్ర కుల గణన సందర్భంగా విశ్వకర్మలుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన విశ్వకర్మ సామాజిక వర్గానికి చేయూతనందించి ఇప్పటికే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన తమ ప్రధాన డిమాండ్లను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుందారం గణేష్ చారి, తాటికొండ శ్రీరాములుచారి,మెడోజు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా క్యూబా సంఘీభావంగా నిరసన

■ క్యూబాపై అమెరికా ఆకాంక్షలను నిరసనగా అక్టోబర్ 29న దేశవ్యాప్తంగా క్యూబా సంఘీభావ ప్రదర్శనలో సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా క్యూబా సంఘీభావంగా, నిరసన




**మేడ్చల్–నవభూమి :** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం క్యూబా పై అమెరికా ప్రజాస్వామ్యవాద దౌర్జన్యం నశించాలని అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి సిఐటియు ఆధ్వర్యంలో ఘట్ కేసర్ మండల కేంద్రంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ నిరసన సందర్భంగా సిఐటియు ఘట్ కేసర్ మండల కార్యదర్శి ఎన్.సబిత మాట్లాడుతూ... క్యూబా పై అమెరికా ఆకాంక్షలను నిరసనగా అక్టోబర్ 29న దేశవ్యాప్తంగా క్యూబా సంఘీభావ ప్రదర్శనలో భాగంగా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా క్యూబా ప్రజలకు సంఘీభావంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది క్యూబా పై అమెరికా సంవత్సరాలుగా నిర్బంధాన్ని ఆంక్షలు ఇలాగే కొనసాగిస్తే సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచంలో ఉన్న కోట్లాదిమంది కార్మిక వర్గం క్యూబాకి అండగా నిలబడతారని క్యూబా ఆరోగ్య సురక్షణ ఆహారం, వ్యవసాయ రంగాలకు వర్తించే విధంగా అమెరికా ఉద్దేశపూర్వకంగా నిషేధాలు పరిమితులను అమలు చేస్తున్నది క్యూబా పై అమెరికా విధించిన వాణిజ్య, ఆర్థిక దిగ్బంధనమే యొక్క ప్రధాన లక్ష్యం ఆకలితో క్యూబా జనాభా మరణిస్తే ప్రజలు వారి అధికారులకు వ్యతిరేకంగా తిరగబడతారు. అమెరికా ఈ దుష్ట పన్నాగం నెరవేరలేదు కానీ క్యూబా ప్రజలు దైనందిన జీవితాన్ని గడపటానికి నిత్యవసరాల కొరత వల్ల అంతులేని కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు ఎస్ శ్రీనివాసు కే.వెంకటేష్ కొయ్యడ చంద్రమోహన్, ఏసుబాబు వెంకయ్య, శ్రీను, స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పూర్వకంగా పట్నంను కలిసిన సీనియర్ నాయకులు





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30: (నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వ చీఫ్ విప్, శాసన మండలి సభ్యుడు పట్నం మహేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు కొలను గోపాల్ రెడ్డి .మర్యాద పూర్వకంగా కలిసిన వారిలో సీనియర్ నాయకులు ఆవుల జగన్యాదవ్,నాగరాజ్ యాదవ్,తలారి సాయి ముదిరాజ్, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరకత గణపతి ఆలయంలో కార్తీకమాస పూజలు ప్రారంభం



**అల్వాల్ , నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30 :** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానా జిగూడలో కార్తీక మాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. బుధవారం స్వామివారికి 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు శనివారం నుండి ఒకటి 12 నుండి 24 ఆదివారం వరకు కార్తీక మాస ఉత్సవాలు జరుగుతాయని ప్రతి సోమవారము శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్య అర్చిత గురు పరంపరాగత మహాసభ శివలింగానికి ఏకాదశ రుద్రాభిషేకం రుద్ర హెూమం మహా పూర్ణాహుతి గురువుగారు చే నిర్వహించబడుతుందని తెలిపారు ఈ పూజలో పాల్గొన్న వారికి నవగ్రహ దోషాల నివారణ విద్యా వివాహ కీర్తి ఆయురారోగ్య ఐశ్వర్య సౌభాగ్య మనశ్శాంతి కలుగుతుందని తెలియపరిచారు

## మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన సమాచార శాఖ కమిషనర్

**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.హరీష్ బుధవారం నాడు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని బి.ఆర్.కె భవన్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త కమిషనర్ కు చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమ చర్యలపై వారు చర్చించారు.



## ప్రజల తాగునీటి కష్టాలు తీర్చాలి

## హెచ్‌ఎండబ్ల్యూఎస్, ఎస్‌బి అధికారుల పై ఆగ్రహం

- **జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!**



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్, బెతస్థ కాలనీలో గత కొన్ని నెలలుగా మంచినీటి సరఫరా మరీ లో ప్రెషర్ వస్తుందని స్థానికులు దృష్టికి తీసుకురావడంతో కాలనీలోని ప్రతి ఇంటికి సంబంధించిన మంచినీటి సరఫరాను పరిశీలించడం జరిగిందని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పేర్కొన్నారు.

**ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...**

డివిజన్లో మంచినీటి సరఫరా లో-ప్రెషర్ సమస్య తీవ్రంగా ఉందని దీపావళి



పండుగ నేపథ్యంలో మంచినీటి కొరత ఉంటే ప్రజల యొక్క అవసరాలు ఎలా తీర్చుకుంటారని హెచ్ ఎమ్ డబ్ల్యూ ఎస్ %డ%ఎస్ బిఅధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సరైంది కాదని మండిపడ్డారు.

హిందువుల పండుగలకు ఒక విధంగా ఇతర మతాలకు సంబంధించిన పండుగలకు సకల సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్న ప్రభుత్వం అధికారులు హిందువుల మనోభావాల పట్ల చిన్నచూపు చూడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. డివిజన్లో మంచినీటి సమస్యను వెంటనే అధికారులు తగిన చర్యలు చేపట్టి సమస్యను తీర్చవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పృథ్వీరాజ్, ధన్ రాజ్, వెంకటేశ్వర్లు, జనార్ధన్ రెడ్డి, విజయవేణి, కుమారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ పరిధిలోని ప్రజలు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలి

- **అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**



**అల్వాల్, నవభూమి ప్రతినిధి , అక్టోబర్ 30 :** అల్వాల్ సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ సమగ్ర సర్వేకు సహకరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం జిహెచ్‌ఎంసి అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్వే కు సంబంధించిన వివరాలు వివరించారు. ప్రతి కుటుంబంలోని సుమారు 60 అంశాలతో కూడిన వివరాలను సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే కు ఏన్యుమరేటర్లకు మార్గదర్శకాలు సూచించిన అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి . సర్వే ముఖ్య ఉద్దేశం దేశము రాష్ట్రంలోని షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగలు తరగతు లు మరియు ఇతర బలహీన వర్గాల సంక్షేమం కొరకు, సామాజిక ఆర్థిక ,విద్య, ఉపాధి మరియు రాజకీయ



అవకాశాలను మెరుగుపరచడానికి ఎంతో దోహదపడుతుందని తగిన ప్రణాళికలు తయారు చేయుట వాటిని అమలు చేయుట కోసమేనని డి సి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తము 60 రోజులలో పూర్తి చేయడం కోసం ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. మొదట ఇంటింటికి పోయి వారి వివరాలను తెలుసుకోవాలని తదనంతరం ఆధార్ కార్డు ,కులం సర్టిఫికెట్స్, సర్వే కోసం కావలసిన వివరాలను తెలిపే పత్రాలను వెరిఫై చేయాలని, ప్రతి ఇంటికి మాత్రం వెళ్లాలని పూర్తి బాధ్యత సూపర్వైజర్ల మీద ఉంటుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి ,ఏఎంహెచ్వో రజిని ,ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, డి ఈ ప్రశాంతి,తో పాటు మున్సిపల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్, సానిటరీ, ట్యాక్స్ విభాగం , ఇతర విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## పాత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లల్లో చోటు ఇవ్వండి

- **జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర**
- **జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం**

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 30 :** కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కొరకు మూడు లక్షల పథకంలో ఎంపిక చేయటం జరిగిందని మాజీ శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు బుధవారం జిల్లా కలెక్టర్ కు నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కేసిఆర్ ప్రభుత్వం సొంత ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం అప్పటి జిల్లా కలెక్టర్ మూడు లక్షల రూపాయల పథకానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను



లబ్ధిదారులకు అందించడం జరిగినదన్నారు. నూతనంగా ఏర్పడిన ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వము వాటికి సంబంధించిన జీవోను రద్దు చేయడం జరిగిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా వందల గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఇలా నిర్మాణ దశలో ఉన్న గృహాల నిరుపేద లబ్ధిదారులకు రాబోయే ఇందిరమ్మ గృహ పథకంలో వారికి అవకాశం కల్పించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ను వినతి పత్రం ద్వారా కోరారు. కొత్తగా ఎంపిక చేసే లబ్ధిదారుల జాబితాలో పాత లబ్ధిదారుల పేర్లు ఉండేలా చూడాలన్నారు.

# దీపావళి పూజా విధానం

■ ప్రణవపీఠాధిపతి బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్



**మేడ్చల్-నవభూమి :** ఆశ్వయుజ మాసంలో కృష్ణ పక్షంలో చతుర్ధశి నాడు శ్రీకృష్ణపరమాత్మ నరకాసురుడ్ని వధించడం వలన నరకచతుర్ధశి అయింది.

పరమపాపాత్ముడు నరకుడు నశించడం వల్ల జగత్తంతా ఆనందంతో ఆ మరునాడు అంటే అమావాస్య నాడు దీపావళి జరుపుకుంటారు.

బ్రహ్మ దేవుడు అమ్మవారిని లోకశ్రేయస్సుకోసం ప్రార్థించగా, ఏ ఇంటిలో అయితే దీపాలు వెలుగుతూ ఉంటాయో, ఆ ఇల్లు సమృద్ధిగా ఆయురారోగ్యాలతో ఉంటాయని అమ్మవారు వరం ఇచ్చింది.

దీపావళి రోజు ఆవుపేడని తప్పకుండా గొబ్బెమ్మలుగా ఇళ్ళ ముందు పెట్టాలి.

దీపావళి రోజు అమ్మవారిని తామర పువ్వులు, ఎఱ్ఱకలువ పూలతో పూజించాలి.

ఈరోజు అమ్మవారిని మనస్ఫూర్తిగా అష్టోత్తరంతో, సహస్రనామాలతో లేదా శ్రీసూక్తంతో కుంకుమ పూజ చేయాలి.

అమ్మవారికి పూజలో ఈ రోజు మన దగ్గర ఉన్న ఆభరణాలు సమర్పించాలి.

పులిహోర, దధ్యన్నం, పాయసాన్నం ఈ రోజు అమ్మకి నైవేద్యంగా సమర్పించాలి.

అమ్మవారికి ఈ రోజు నాలుగు ప్రదక్షిణలు చేయాలి.

సాయంత్రం వేళ గుమ్మం దగ్గర నువ్వుల నూనెతో మాత్రమే దీపం వెలిగించాలి.

దీపాలు తొమ్మిది లేక పద్దెనిమిది లేక ఇరవై ఏడు ఆవిధంగా పెట్టాలి.

గోంగూర కాడలు నూనెలో నానబెట్టి, కాడకి వత్తి కట్టుకుని దిబ్బు దిబ్బు దీపావళి మళ్ళీ వచ్చే నాగులచవితి అని అంటూ కింద కొట్టాలి. ఇలా చేస్తే వాస్తు దోషాలు, దృష్టి దోషాలు పోతాయి

రాత్రి తిరిగి ఇంటి గుమ్మం దగ్గర హారతి వెలిగించి, కళ్ళకు అద్దుకుని గుమ్మం బయట పారవేసి, కళ్ళు, కాళ్ళ కడుక్కోవాలి.

దీపావళి నాడు స్వయంపాకం దానం చేసేవాళ్ళు పితృదేవతల య్నొక్క అనుగ్రహం పొందుతారు.

సూర్యోదయం నుంచి, సూర్యాస్తమయం లోపు గురు దర్శనము చేసుకోవడం మంచిది.

**దీపావళి ప్రత్యేకత...**

దీపావళి అని పిలవడములోనే అందులో పెద్ద విశేషము ఉన్నది సుమా అని సూచించారు. దీపావళి పండగ ప్రత్యేకముగా దేనికి ఉపయోగపడుతుంది అంటే ఒకటి అలక్ష్మి పరిహారము, రెండు జీవోన్నతి. దరిద్రముతో బాధపడుతున్న వాళ్ళు, కలిసిరాని వాళ్ళు, దుఃఖిస్తున్నవాళ్ళు దీపావళి పండగనాడు చెయ్యవలసిన విధిని సక్రమముగా పాటిస్తే లక్ష్మీదేవి అనుగ్రహం కలిగి ఇంట్లోనుండి అలక్ష్మి వెళ్ళిపోతుంది. దరిద్రముతో బాధపడుతున్నవాళ్ళని వాళ్ల పాపాన్ని తీసేసి లక్ష్మీ కటాక్షాన్ని కల్పించడం కోసం దీపావళి తిధి వచ్చింది. జీవోన్నతి అంటే మనం ఈశ్వరుడు ఎలా బ్రతకద్దని చెప్పాడో అలాంటి పనులు ప్రతీరోజూ చాలా చేస్తుంటాము. ఈశ్వరుడు ఎలా బ్రతకమన్నాడో ఆ పనులు చాలా తక్కువ చేస్తాము అప్పుడు అవి పాపములు. ఉదాహరణకి సూర్యోదయమునకు ముందు నిద్రలేవాలి, లేవట్లేదు, అసుర సంధ్య వేళ పడుకోకూడదు. పడుకుంటున్నాము. ఇంట్లో దీపం పెట్టకుండా ఇల్లు తాళం వేసి ఎక్కడకీ వెళ్ళకూడదు. తాళం పెట్టి ఊళ్ళు వెళ్ళడము వలన ఇంట్లో ఈశ్వరుడికి నైవేద్యం లేదు. ఇవన్నీ దోషములు. మరి ఈ దోషాలన్నీ ఎలా పోతాయి? పాపాలు పోగొట్టుకుని నరకభయాన్ని దూరం చేసుకోవడానికి ఉపయోగపడేది దీపావళి నాటి అమావాస్య తిధి. పాపం నుండి విముక్తి చేస్తుంది అంటే ప్రతీ ఏడాదీ తప్పులు చేసేసి దీపావళి చెయ్యమని కాదు. సాధ్యమయినంత తగ్గిస్తూ మన చేతిలో లేక జరిగిపోయింది అనుకున్న దానికి పరిహారం కోసం కనీసములో కనీసం దీపావళి పండగ జాగ్రత్తగా చేసుకోవాలి.

దీపావళి పండగనాడు లక్ష్మి పోవాలి, జీవోన్నతి జరగాలి అంటే ఏమి చెయ్యాలి?

**దీపావళి స్నాన విధి:-**

"తైలే లక్ష్మీ జలే గంగా దీపావళి తిథౌ వశేత్. అలక్ష్మీ పరిహారార్థం తైలాభ్యంగో విధీయతే"

అని శ్లోకం చెప్తూ దీపావళి అమావాస్య రోజు తెల్లవారుఝామున స్నానం చెయ్యాలి.

తైలే లక్ష్మీ ఆ ఒక్కరోజు నూనెలోకి లక్ష్మీదేవి ప్రవేశిస్తుంది. నూనెలో లక్ష్మి ఉండదసలు కానీ ఆ ఒక్క తిధినాడు నువ్వుల నూనెలో లక్ష్మీదేవి ప్రవేశిస్తుంది.

ఇంతకీ స్నానం అసలు ఎప్పుడు చెయ్యాలి?

ఇంకా ఒక ఝాము తెల్లవారడానికి ఉందనగా అంటే తెల్లవారుఝామున నాలుగు, నాలుగున్నర మధ్యలో లేచి ఒంటికి, తల మీద నువ్వుల నూనె రాసుకుని పైన చెప్పిన శ్లోకం చెప్తూ స్నానం చెయ్యాలి. స్నానం చేసి దీపం వెలిగించడం వల్ల అలక్ష్మి పోతుంది. మరి పాపం ఎలా పోతుంది?పాపము గంగా స్నానము చేత పోతుంది.

అందరము ప్రతిరోజు గంగాస్నానం చెయ్యలేము కానీ పరమేశ్వరుడు మినహాయింపుని ఇచ్చాడు. దీపావళి అమావాస్య తెల్లవారడానికి ఇంకా ఒక్క ఝాము ఉన్నదనగా ఎక్కడ తటాకము కానీ, నుయ్యి కానీ ఉన్నచోట, ఇంకా చెప్పాలంటే నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆ ఒక్క రోజు ఒక్క తెల్లవారు ఝామునందు మాత్రమే, ఒక్కసారే గంగ ప్రవేశిస్తుంది.

ఒకవేళ దరిద్రముతో బాధపడుతు అనుకున్నది ఏదీ కలిసిరావట్లేదు చాలా బాధలో ఉన్నామని అనుకుని నివారణకు ఒక మార్గం దొరకాలి అంటే ఇలా స్నానం చెయ్యాలి.

దక్షిణాయణ పుణ్య కాలములో కాశీ వెళ్ళకుండా గంగా స్నానం సంకల్ప సహితముగా చెయ్యడానికి అవకాశం ఇవ్వగలిగినటువంటి తిధి ఒక్క దీపావళి అమావాస్య మాత్రమే.

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ నర్మదా సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

అని ఏమీ మంత్రం చెప్పకపోయినా దీపావళి అమావాస్య రోజు తెల్లవారుఝామున స్నానం చేస్తే గంగా స్నానం చేసిన ఫలితం ఖాతాలో వేస్తారు.

గంగా స్నానం చేస్తే ఏమి అవుతుంది?

పరమేశ్వరుడి శరీరాన్ని తగిలి భూమి మీదకి వచ్చినటువంటి గంగలో మునక వేసినా, నాలుక మీద వేసుకున్నా, స్నానం చేసినా లేదా "గంగ,గంగ,గంగ" అని మూడు మాట్లు అన్నా కానీ ఆఖరికి కాశీలో చాలా కాలం ఉండి గంగా స్నానం చేసి చనిపోయే వేళకి కాశీలో లేకుండా చనిపోయినా కాశీలో చనిపోయారన్న ఫలితం వేస్తారు.

దీపావళి అమావాస్య నాడు జీవుడు అభ్యున్నతిని ఎలా





పొందాలి..

జీవుడికి అభ్యున్నతి అంటే? మనలో ఉన్న జీవుడు వచ్చే జన్మలోకూడా వేరొక శరీరములోకి వెడతాడు ఆ జీవుడు. అక్కడ పాపం లేని కారణం చేత చక్కగా సంతోషముగా హాయిగా బ్రతకగలగాలి అంటే గంగా స్నానం చెయ్యాలి. ఆ గంగా స్నానాన్ని గుమ్మం కదలకుండా చెయ్యగలిగే అవకాశం ఒక్క దీపావళి అమవాస్య నాడే.

యధార్ధముగా చెప్పాలంటే నరకద్వారము చూస్తామేమో అన్న భయం లేనివారు ఎవరూ ఉండరు. అందరికీ ఉంటుంది. ఆ భయం పోగొట్టడానికీ, ప్రశాంతమైన స్థితిలో ఈశ్వర సేవకులు వచ్చి అంత్యకాలములో తీసుకెళ్ళేటట్లు అనుగ్రహం పొందాలి అంటే దానికి ఒక్క దీపావళి అమావాస్య నాడే అవకాశం. అందుకే అమావాస్య నైమిత్తిక తిధి, అమావాస్య పితృ తిధి, అమావాస్య అటు దైవ శక్తితో ఇటు పితృ దేవతా తిధితో కలిసి శక్తి పొందిన ఒకే ఒక అమావాస్య దీపావళి అమావాస్య.

ఇన్ని లక్షణాలు ఉంటాయి దీపావళి అమావాస్యలో...

"నేను దేహం విడిచిపెట్టేసినప్పుడు నాకు యమ భటులు కనపడకూడదు. ఈశ్వర భటులు కనపడాలి" అనే కోరిక ఉన్నవాళ్ళు దీపావళి అమావాస్య రోజున స్నానం చేసినప్పుడు ఏమి చెయ్యాలి.?

ఒంటికి నూనె రాసుకోవడం ఒకటే కాకుండా చెయ్యవలసినది ఇంకొక విధి, ఉత్తరేణి చెట్టు తెచ్చుకుని చుట్టూ త్రిప్పుకుని స్నానం చెయ్యడం. ఆ చెట్టుని ఏదో అలా వేళ్ళతో ఉన్నదానిని తీసుకొచ్చి కడిగేసి ఓ కొమ్మ తెచ్చుకుని స్నానం చెయ్యకూడదు.

ఉత్తరేణి చెట్టుని పైకి తీసినప్పుడు మట్టి పెళ్ళలతో సహా ఆ చెట్టు పైకి లేవాలి. అంటే మొక్కని పైకి పీకితే మట్టి బెడ్డలతో ఉండేటట్లుగ పైకి తీయాలి. అంటే బాగా నీళ్ళు పోసి పైకి తీస్తే అది మట్టితోటి పైకి వస్తుంది. అలా మట్టితోటే తెచ్చుకోవాలి. మట్టితోటే తెచ్చుకుని, స్నానం చేసేటప్పుడు ఆ ఉత్తరేణి చెట్టుని తనకు తానే త్రిప్పుకోవాలి. ఎవరో త్రిప్పరు దృష్టి దోష పరిహారార్ధం తనకి తానే త్రిప్పుకోవాలి.

ఆ త్రిప్పుకునేటప్పుడు మాత్రం ఒక శ్లోకం చెప్పాలి

శీతలోష్ఠ సమాయుక్తా సకంటక దళాన్వితా హరపాపం అపామార్గ భ్రామ్యమానః పునః పునః

అని చెప్పాలి.

ఒక్కమారు త్రిప్పుకోకూడదు. కనీసములో కనీసం మూడు మార్లు త్రిప్పాలి. ఆ చెట్టుని పట్టుకుని తలచుట్టూ త్రిప్పుకుని ఈ శ్లోకం చెప్పాలి

ఈశ్వరా! ఇదిగో ఉత్తరేణి చెట్టుని తెచ్చాను. శీతలోష్ఠ సమాయుక్తా అంటే మట్టిపెళ్ళలతో ఉన్నటువంటి ఈ ఉత్తరేణి చెట్టుని తెచ్చాను. ఇది

సకంటక దళాన్వితా ఇది చిన్న చిన్న ముళ్ళతోటీ





ఆకులతోటీ ఉన్నది. అటువంటి ఈ చెట్టు

హరపాపం ఇది నా పాపములను అన్నింటినీ కూడా పోగొడుతుంది

అపామార్గ-ఓ ఉత్తరేణి చెట్టు

భ్రామ్యమానః పునః పునః- నేను మళ్ళీ మళ్ళీ త్రిప్పుకుంటున్నాను ఈ చెట్టుని అని ఉత్తరేణి చెట్టు నాలుగైదు మార్లు తల చుట్టూ త్రిప్పుకుని ప్రక్కకి పారేసి ఆరోజు నిర్భయముగా దక్షిణ దిక్కుకి తిరగాలి.

దక్షిణ దిక్కుకి తిరిగి యగ్నోపవీతం ఉన్నవాళ్లయితే యమధర్మరాజుకి తర్పణ ఇస్తారు ఆరోజున - యమాం తర్పయామి - యమాం తర్పయామి - యమాం తర్పయామి- అంటూ యముడికి తర్పణ ఇవ్వాలి. కనీసములో కనీసం యముడికి తర్పణ ఇవ్వకపోతే యమధర్మరాజు మీద ఒక స్తోత్రం ఉన్నది అది ఒక్క దీపావళి అమావాస్య రోజే చదవాలి. పోనీ ఆ నామాలు అవీ రాసుకోవడం, చదవడం భయం అంటే కనీసములో కనీసం ఈ ఉత్తరేణి చెట్టు తిప్పేసి స్నానం చేసేటప్పుడు దక్షిణ దిక్కుకి తిరిగి "ఓ యమ ధర్మరాజా! నీకు నమస్కారం" అని చెప్పి మళ్ళీ ఉత్తర దిక్కుకి తిరిగి స్నానం చెయ్యాలి.

స్నానం చేసేటప్పుడు ఒంటి మీద స్నాన శాటీతోటే చెయ్యాలి.

దిగంబరముగా చేస్తే ఇవన్నీ వ్యతిరేక ఫలితాలు ఇస్తాయి. అందుకని దిగంబరముగా చెయ్యకూడదు. చిన్న తువ్వాలో ఏదో కట్టుకుని చెయ్యాలి.

ఇలా దీపావళి అమావాస్యని ఎవరు చేస్తారో వాళ్ళకి జీవోన్నతి, లక్ష్మీ కటాక్షము కలిగి, అంత్యకాలములో ఈశ్వర భటులు తీసుకెళ్ళేటట్లుగా, మరణించాక నరకద్వార దర్శనము లేకుండా భగవంతుడు అనుగ్రహిస్తాడు.

**బ్రహ్మశ్రీ తిరుమల మనోహరాచార్య**

# రియల్ రంగం ఏజెంట్లను గుర్తించాలి

## తెలంగాణ ప్రభుత్వానికి తెలంగాణ రియల్ ఎస్టేట్ ఫోరం విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి-** రియల్ ఎస్టేట్ రంగంలో అసంఘటితంగా పనిచేసే రియల్ ఎస్టేట్ ఏజెంట్లు రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతుగా గొప్ప పాత్ర పోషిస్తారని కానీ వారికి సరైన గుర్తింపు లేకుండా పోతుందని తెలంగాణ రియల్ ఎస్టేట్ ఫోరం ప్రతినిధులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాపోయారు. అందుకే నవంబర్ 6వ తేదీన శ్రీనగర్ కాలనీ లో గల సత్యసాయి నిగమములో రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేసే ఏజెంట్లతో ఒక సమావేశం నిర్వహించి వారి సాధక బాధకాలను తెలుసుకొని, సంఘటితంగా ఏర్పడి తమకు సరైన గుర్తింపు ఇవ్వవలసిందిగా, అలాగే రియల్ ఎస్టేట్ రంగంలో ఏజెంట్లు పడే బాధలను గుర్తించి వాటిని ప్రభుత్వానికి తెలపడం ద్వారా ఏజెంట్లకు న్యాయం జరుగుతుంది అని, సమావేశంలో తీసుకునే నిర్ణయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి తమ బాధలను తీర్చవలసిందిగా వారికి విజ్ఞప్తి చేయబోతున్నామని అధ్యక్షులు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,సభ నిర్వాహక అధ్యక్షులు అంబల్ అరుణ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రియల్ ఎస్టేట్ ఏజెంట్లను ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,అనంత హరి,పెండ్యాల రామ నాయుడుతదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ డివిజన్లో విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టాలి

## అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30 :** అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్ట్రీట్ లైట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆల్వాల్ డివిజన్లో విద్యుత్ దీపాలు అక్కడక్కడ వెలుగుడం లేదని వెంకటేశ్వర పార్కులో ఐ మాస్ట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అవసరం ఉన్న చోట కాలనీ కాలనీవాసులతో కలిసి సహకరించాలని అధికారులను కోరారు. ఈ ఈ కార్యక్రమంలో డి ఈ రఘుపతి రెడ్డి ప్రసాద్ రమేష్ శ్రీకాంత్ పాల్గొన్నారు స్థానిక నాయకులు మల్లేష్ గౌడ్ రమేష్ మహేష్ పాల్గొన్నారు

# కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 30 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నెల రోజులు ప్రత్యేక పూజలు, దీపోత్సవం నిర్వహించ నున్నట్లు బుధవారం ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ నవంబర్ రెండో తేదీ నుండి డిసెంబర్ ఒకటో తేదీ వరకు దేవాదాయ శాఖ మంత్రి,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ఆలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు, దీపోత్సవం నిర్వహిస్తు న్నట్లు భక్తులు ఈ కార్య క్రమంలో వేలాదిగా పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు. శివాలయం అర్చకులు వెంకటరమణ మాట్లాడుతూ ప్రతిరోజు స్వామివారి సన్నిధిలోని శివాలయంలో నిత్యాభి షేకములు,ప్రత్యేకపూజలు,ప్రతిరోజు ఆకాశదీపోత్స వం,నిత్య అన్నదానం,

# సమష్టి సహకారంతో సమర్థవంతగా విధులు నిర్వర్తించాలి

- ఉద్యోగ విరమణ కార్యక్రమంలో సమాచారశాఖ అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే











**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి-** అధికారులు ఉద్యోగుల సహకారంతోఉద్యోగ బాధ్యతలను విజయవంతగా నిర్వర్తించానని సమాచారశాఖ అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే తెలిపారు.

ప్రస్తుతం సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో అదనపు సంచాలకులు గా విధులు నిర్వర్తిస్తున్న

నాగయ్య కాంబ్లే బుధవారం ఉద్యోగ విరమణ పొందారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో ఆ శాఖా పూర్వ కమిషనర్ హనుమంత రావు, ప్రస్తుత కమిషనర్ హరీష్, అధికారులు ఉద్యోగుల ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాచారశాఖ అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే మాట్లాడుతూ తన 39 ఏండ్ల ఉద్యోగ జీవితంలో డివిజన్ పౌర సంభంధాల అధికారి నుండి అదనపు సంచాలకుల వరకు వివిధ హెూదాలలో పలు జిల్లాలో పని చేశానన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల్లో చేరేవేసే క్రమంలో అటు అధికారులు ఇటు మీడియా ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగానన్నారు.

ఐ అండ్ పిఆర్ కమిషనర్ హరీష్ మాట్లాడుతూ....సమాచార శాఖ లో సుదీర్ఘ కాలం పాటు విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను, కఠిన పరిస్థితులను ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం గొప్ప విషయమన్నారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం చేశారని కొనియాడారు. నిబద్దత, అంకితభావంతో బాధ్యతాయుతంగా సమాచార శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. భవిష్యత్తులో

శాఖకు ఏవైనా సలహాలు సూచనలు అవసరమైతే సంప్రదిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో ఎఫ్ డి సి ఈ డి కిషోర్ బాబు, సంయుక్త సంచాలకులు డి స్ జగన్, కన్నెగంటి వెంకట రమణ, డి శ్రీనివాస్, ఉప సంచాలకులు వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, హష్మీ , సమాచార శాఖ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందుతున్న అధికారులను

# సన్మానించిన మాజీ కార్పొరేటర్ రంగారావు





**కూకట్పల్లి, అక్టోబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సన్మానించారు. బుధవారం మూసాపేట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పోందుతున్న మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అడప రమేష్ ని, మూసాపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి డి మల్లేశ్వర్ ని, డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ ఎన్. సుకునందన్ రెడ్డి లను ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ రమేష్ తను కార్పొరేటర్ ఉన్నప్పటి నుంచి దాదాపు 15 సంవత్సరాల సంబంధాలు ఉన్నాయన్నారు. జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో సెక్రటరీ సెక్షన్ లో పని చేస్తూ సెక్రటరీగా, వివిధ సర్కిలలో డిప్యూటీ కమిషనర్ గా పని చేసి చివరగా మూసాపేట సర్కిల్లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసి రిటైర్ అవ్వడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. జిహెచ్ఎంసి గా ఏర్పడి నప్పటినుండి ఉమ్మడి సర్కిల్ కానీ మూసాపేట సర్కిల్ గా ఏర్పడినప్పటి నుండి గాని పనిచేసిన డిప్యూటీ కమిషనర్ ల కంటే రమేష్ ఎక్కువగా పని చేసి ఇటు ప్రజలకు అటు చిన్న స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారులతో ఇటు ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో దీపావళి సంబరాలు







**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30:(నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందా నగర్ లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో, దీపావళి పండుగ సందర్భంగా, స్కూల్ మేనేజ్మెంట్ వారు నిర్వహించిన దీపావళి పండుగ సంబరాలకు, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కె.యం.ప్రతాప్ విచ్చేశారు.ఈ సందర్భంగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, స్కూల్ మేనేజ్మెంట్ వారికి దీపావళి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్మేనేజ్మెంట్వారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌కే ట్రావెల్స్ బస్సు భీభత్సం డైవర్ నిర్లక్ష్యం : జిహెచ్ఎంసి కార్మికుడు హరికృష్ణ మృతి

### కార్మికునికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు,కార్మికుల ధర్నా







**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30:(నవ భూమి ప్రతినిధి)** జీడిమెట్ల పి.యస్ పరిధి షాపూర్ నగర్ లో అతి వేగంతో ద్విచక్ర వాహనం పై వెల్తున్న వాహనదారుని ఆర్కే ట్రావెల్స్ బస్సు అతి వేగంతో ఢీకొట్టి ఈడ్చికెళ్లింది. దీంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు.. ప్రాదమిక దర్యాప్తు లో మృతుడు జిహెచ్ఎంసి రాంకీ సంస్థ లో క్రాంట్రాక్ట్ పద్దతి లో పనిచేసే జిహెచ్ఎంసి 23 సర్కిల్ లో హరికృష్ణ ఇన్ చార్జ్ పనిచేస్తాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ హాస్పటల్కుతరలించారు. సంఘటన స్థలం లో ప్రమాదానికి కారణమైన ఆర్కే ట్రావెల్స్ బస్సు. నిలిపి వేసి ఉదయం రోడ్లపై పనిచేస్తున్న మునిసిపల్ కార్మికులు స్థానికులు రోడ్డు పై ఆందోళనిర్వహించారు. కేసు నమోదు చేసుకొన్న జీడిమెట్ల పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పటల్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## 2024-25 కాలానికి సంబంధించి 'ధాన్యం సేకరణ' పై సమావేశం ఏర్పాటు

- రైస్ మిల్లుల యజమానులతో జిల్లాలో వానాకాలం, 2024-25 కాలానికి సంబంధించి 'ధాన్యం సేకరణ' పై సమావేశం ఏర్పాటు







**మేడ్చల్-నవభూమి :** మేడ్చల్ జిల్లా డి.విజయేందర్ రెడ్డి అదనపు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు), మేడ్చల్ మల్కాజిరి జిల్లా వారి అధ్యక్షతన పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్.సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కోపరేటివ్ అధికారి, వెంకట్ రెడ్డి సొసైటి చైర్మన్లు ధాన్య సేకరణ కేంద్రాల ఇంచార్జ్ లు రైస్ మిల్లుల యజమానులతో జిల్లాలో వానాకాలం, 2024-25 కాలానికి సంబంధించి 'ధాన్యం సేకరణ' పై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రభుత్వం, రాష్ట్రంలో మొదటిసారిగా రేషన్ కార్డుదారులకు జనవరి - 2025 నుండి సన్నబియ్యం పంపణీ చేయుటకు నిర్ణయం తీసుకున్నదని, అందులో భాగంగా, రైతుల నుండి క్వింటాలుకు రూ.500 అదనపు బోనస్ తో సన్నధాన్యంను, ధాన్యం కొనుగోలు కేంద్రాల సేకరించుటకు అనుమతి నిచ్చినదని తెలిపినారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ లు ముందస్తుగా రైతులను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, అరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలసిందిగా చైతన్యపరిచ వలసిందిగా ఆదేశించినారు. వరికోత సమయంలో వరినూర్పిడి యంత్రాల వారితో మాట్లాడి ఒక క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి వచ్చునట్లు చుసుకోవలందిగా కోరినారు. ఆ తదుపరి ఇతర రాష్ట్రాలనుండి వచ్చు ధాన్యంను ఎట్టిపరిస్తులలో మన జిల్లాలోని కొనుగోలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినారు. తదుపరి సన్న వడ్లు కొనుగోలు సమయంలో ఒకే కేంద్రంలో సన్నవడ్లకు, దొడ్డు వడ్లకు ప్రత్యేక విభాగాలు ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలని, సన్నవడ్లకు గన్ని బాగులపై 'ఎస్' అనే అక్షరంతో పాటుగా జిల్లా సెంటరు కోడు ఉండునట్లుగా చుసుకోవలసిందిగా, సన్నవడ్ల లోడును / దొడ్డువడ్ల లోడులను వేరువేరుగా రైస్ మిల్లులకు పంపాలని ఆ మేరకు రిజిస్టర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించినారు. కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ నియమాల ప్రకారం అన్నీ రకాల ఏర్పాట్లు ఉండునట్లు చుసుకోవలసిందిగా ఆదేశించినారు. రైస్ మిల్లుల యజమానులను సన్నవడ్ల దిగుమతుల సమయంలో తగు జాగ్రతలు పాటించి వాటిని ప్రత్యకంగా లాట్లు వేసి సెపరేటు రిజిస్టర్లు పెట్టవలసిందిగా కోరుతూ రైస్ మిల్లులవద్ద వడ్లు దింపుకొను సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని కోరినారు. రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు. చివరగా అందరు సంబదిత అధికారులు సమిష్టిగా పనిచేసి జిల్లాకు ప్రభుత్వానికి ధాన్యం కొనుగోలు విషయంలో మంచి పేరు తీసుకురావలసిందిగా కోరడమైనది.

## కూకట్‌పల్లి జొమాటో యాజమాన్య గోదాముపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి

- 18 కిలోల పుట్టగొడుగుల ప్యాకేజీలు సీజ్
- హోటల్స్, రెస్టారెంట్లు, క్యాటరర్స్ పరిశ్రమ కోసం సరఫరా
- ఆహార భద్రత నియమాలు ఉల్లంఘన





**కూకట్‌పల్లి, అక్టోబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లిలోని జొమాటో కు సంబంధించిన గోదాముపై టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో గోదాములో 18 కిలోల ముందస్తు పుట్టగొడుగుల ప్యాకేజీలను గుర్తించారు. ఆహార భద్రతా ప్రమాణాలపై ఆందోళన వ్యక్తం చేశారు. సరిగా లేని ప్యాకేజింగ్ పద్ధతులు, పరిశుభ్రమైన పద్ధతులకు కట్టుబడి ఉండక పోవడాన్ని గుర్తించారు. ఇందులో ఐటమ్స్ ను హోటల్స్, రెస్టారెంట్లు, క్యాటరర్స్ పరిశ్రమ కోసం సరఫరా చేస్తారు. ఈ గోదాము నుంచి పండ్లు, కూరగాయలు, మాంసం, సీఫుడ్, గౌర్మెట్ ఫుడ్స్, ప్యాకేజింగ్ మెటీరియల్స్, వినియోగ వస్తువులు, కిచెన్ పరికరాలతో సహా అనేక రకాల అవసరమైన వంటగది సామాగ్రిని సరఫరా చేస్తారు. గిడ్డంగి అస్తవ్యస్తంగా, అపరిశుభ్రమైన స్థితిలో ఉన్నట్లు సోదాల్లో తేలింది. మురికి నిల్వ రాక్‌లు, ఆహార భద్రత శిక్షణార్థులు ఎవరూ లేరని పోలీసులు తెలిపారు. గ్లౌజ్ లు లేకుండా, తలపాగా, అప్రాన్ వంటి అవసరమైన రక్షణ కవచాలు లేకుండా అక్కడ పనిచేస్తున్న వారిని గుర్తించారు. మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు లేవని, వినియోగదారుల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తుందని దర్యాప్తులో వెల్లడైంది. ఆహార ఉత్పత్తులతో పాటు సౌందర్య సాధనాలు సరిగ్గా నిల్వ చేయాలేదని తేలింది. దీంతో గోదాము నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. అధిక భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని జొమాటో తెలిపింది. గుర్తించిన సమస్యలను సరిచేయడానికి తమ గిడ్డంగి భాగస్వామితో కలిసి పనిచేస్తున్నామని పేర్కొంది.అటు ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా పలు హోటల్లు, రెస్టారెంట్లలో దాడులు చేస్తున్నారు. తాజాగా సికింద్రాబాద్ నాన్ కింగ్ చైనీస్ రెస్టారెంట్ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు చేశారు. కిచెన్ పరిసరాలు, ఫ్రిడ్జ్ అపరిశుభ్రంగా ఉన్నట్లు కనిపించింది. తుప్పుపట్టిన రిఫ్రిజిరేటర్ లో చికెన్, మటన్ నిల్వ చేస్తున్నట్లు కనిపిస్తోంది. అలాగే కిచెన్ లో ఓపెన్ డ్రైనేజీ ఉంది. సోమవారం రేష్మ బేగం అనే మహిళ ఫుడ్ పాయిజన్ తో మృతి చెందారు. ఈ ఘటన హైదరాబాద్ లో కలకలం సృష్టించింది. జీహెచ్ఎంసీ అధికారులు చింతల్ బస్తీలోని మోమోస్ తయారి సెంటర్లో దాడులు చేశారు. అక్కడ దారుణ పరిస్థితులు గుర్తించి వెంటనే కిచెన్ ను సీజ్ చేశారు. దీంతో జనాలు బయట తినాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. జొమాటో ద్వారా కూరగాయలు తెప్పించుకుందామనుకుంటే కూడా సరైన ప్రమాణాలు పాటించడం లేదు.

## సామాజిక కార్యకర్త రాజేశ్వరికి ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ అమెరికన్ అక్రెడిటేషన్ అఫిలియేషన్ సర్టిఫికేట్ డాక్టరేట్ గౌరవం

### కూకట్పల్లి ప్రగతినగర్ నివాసి రాజేశ్వరి



**ఖైరతబాద్, అక్టోబరు30 (నవభూమి ప్రతినిధి),** సామాజిక కార్యకర్త రాజేశ్వరి కి ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ అమెరికన్ అక్రెడిటేషన్ అఫిలియేషన్ సర్టిఫికేట్ డాక్టరేట్ గౌరవం ఇంటర్నేషనల్ గ్లోబల్ పీస్ యూనివర్సిటీ అమెరికన్ అఫిలియేషన్ సర్టిఫికేట్ కమిటీ సిఫార్సుపై ఈ యూనివర్సిటీ సెనెట్ బోర్డ్ వారికి అందజేసిన అధికారానికి అనుగుణంగా, అందజేసిన రాజేశ్వరి సామాజిక కార్యకర్త హైదరాబాద్ అంతర్జాతీయ గౌరవం డాక్టరేట్అన్ని హక్కులు, అధికారాలు, ఇమ్యూనిటీలు మరియు సాక్ష్యంలో అటువంటి డిస్టిన్తో 29 అక్టోబర్ 2824న విశ్వవిద్యాలయ ముద్రతో ఈ గౌరవ డాక్టరేట్ అందించటం జరిగింది రాజేశ్వరీకు డాక్టరేట్ అందుకున్నారు డాక్టర్ దోమన చిన్నారావు నిర్వవించారు ఈ కార్యక్రమాల్లో తదితరులు పాల్గొన్నారు.

## నవరంగ్ పార్టీ అభ్యర్థి యాసిన్ మాలిక్ కేరళ రాష్ట్రం వాయనాడ్ 2024 లోక్‌సభ ఉప ఎన్నికలో పోటీ




**ఖైరతబాద్, అక్టోబరు 30 (నవభూమి ప్రతినిధి),** జలీల్ జాతీయ పార్టీ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు/అధ్యక్షుడు) అభ్యర్థి షేక్ యాసిన్ షేక్ మాలిన్ జాతీయ పార్టీనవరంగ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేయుచున్నారు వారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారుకేరళ రాష్ట్రం వాయనాడ్ 2024 లోక్‌సభ ఉప ఎన్నికలో గ్లాస్ టంబ్లర్ చిహ్నంపై మీ అమూల్యమైన ఓటు వేయండి మరియు భారీ మెజారిటీ షేక్‌తో విజయం కోసం పార్టీ. జలీల్ (నవరంగ్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు/అధ్యక్షుడు)
సీరియల్ నంబర్ 6 మా ఎన్నికల చిహ్నం గాజు టంబ్లర్
సంప్రదింపు నంబర్: 9848519786, 9063960145

## నవంబర్ 5న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన, అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయపార్టీలు, సంఘాల, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమీషన్ ప్రతినిధుల బృందం నవంబర్ 5న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం కానున్నదని, అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు హాజరై తమ అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా నేరుగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో నవంబర్ 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కమీషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, బిసి వెల్ఫేర్ శాఖ కమీషనర్లతో కూడిన బృందం ప్రజాభిప్రాయ సేకరణ జరుపనుందని, ఉమ్మడి ఖమ్మం (ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు సంబంధించి అభిప్రాయాలు

# రేవంత్ అబద్ధాలకు గెబెల్స్ కూడా సిగ్గుపడుతున్నారు



హరీశ్‌రావు ఎద్దేవా

**హైదరాబాద్ అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి–** పిల్లలు ఎక్కడ చెడిపోతారోనన్న భయంతో.. తల్లిదండ్రులు టీవీలు బంద్ పెడ్తున్నారు రేవంత్ రెడ్డి అబద్దాలు చూసి గెబెల్స్ కూడా సిగ్గు పడ్తారు రేవంత్ రెడ్డి మాటలపై ప్రజలకు నమ్మకం పోతోంది రేవంత్ రెడ్డి మాటలు విన్న పిల్లలు.. వాటినే పరీక్షల్లో రాస్తే పరిస్థితి ఏంటి? హైద్రాబాద్ కు మూడు దిక్కుల సముద్రం ఉందన్న రేవంత్ కామెంట్స్ పై సోషల్ మీడియాలో జోకులు పేలుతున్నాయి రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడు దిల్ సుఖ్ నగర్ లో విమానాలు అమ్ముతారని రేవంత్ అనటం హాస్యాస్పదం. మల్లన్న సాగర్‌లో 50,000 ఎకరాలు ముపునకు గురైందని ముఖ్యమంత్రి అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. మొత్తం ప్రాజెక్ట్ సేకరించిన భూమి 17 వేల 871 ఎకరాలు. అందులో 3280 ఎకరాలు ప్రభుత్వ ల్యాండ్ ఉంది. మొత్తం సేకరించిన భూమి 14,591 ఎకరాలు మాత్రమే. మరి 50 వేల ఎకరాలు ఎక్కడి నుండి వచ్చింది. నిర్వాసితులకు 2013 చట్టం కంటే మెరుగైన ప్యాకేజీ ఇచ్చినం. అవన్నీ ప్రభుత్వ రికార్డులే. తెప్పించుకుని చూడు కళ్ళు తెరిచి మాట్లాడు. గోబల్స్ సిగ్గుపడే లాగా అబద్ధాలు మాట్లాడుతున్నారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, మళ్లీ వచ్చి మల్కాజ్‌గిరిలో పోటీ చేశాడు. ఆగస్టు 15లోగా రుణమాఫీ పూర్తి చేస్తామని మాట తప్పాడు. మాట మీద నిలబడని ముఖ్యమంత్రిగా రేవంత్ చరిత్రలో నిలుస్తారు. 31 రకాల సాకులతో రుణమాఫీ ఎగ్గొట్టారు. దాన్ని పూర్తి రుణమాఫీ కాదు.. పాక్షిక రుణమాఫీ అంటారు. ఏడాది పూర్తి అవుతుంది. ఇంకా పూర్తి క్యాబినెట్ వేయలేక పోయావ్. రాష్ట్రం సమస్యల కుప్పగా మారింది. ముఖ్యమంత్రి చేయాల్సిన పనులు పక్కన పెట్టి రాజకీయాలు చేస్తున్నావ్. కేసీఆర్‌కి నీకు పోలిక పొంతన ఉందా.. నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉంది. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా..? రాకపోతే నువు తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతుండేనా. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి.. కేసీఆర్ పెట్టిన బిక్ష కేసీఆర్ ఇస్ ఏ సేవియర్ అండ్ ప్రొటెక్టర్ ఆఫ్ తెలంగాణ. ఇప్పుడు ఎన్నికలు పెడితే.. బీఆర్ఎస్ కు 100సీట్లు వస్తాయి సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చూసుకోవాలి కుర్చీని ఎప్పుడు ఎవరు గుంజుకుపోతారోనన్న భయంతో రేవంత్ ఉన్నాడు ఐదేళ్ళ తర్వాత వచ్చేది బీఆర్ఎస్. సీఎం అయ్యేది కేసీఆర్ ప్రజలు డిసైడ్ అయ్యారు. దేశంలో కాంగ్రెస్ మూడు సార్లు ఓడింది. కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? రుణమాఫీ విషయంలో రేవంత్ రైతులను మోసం ఆరు మంత్రి పదవులను నింపడానికే రేవంత్ కయ హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులును కూడా నింపలేదు. ఈ మధ్య కాలంలో ఒక మంత్రి గవర్నర్‌ను కలిశాడు. ఇంకో మంత్రి హెలికాప్టర్ ఇవ్వలేదని అలిగాడు. మరో మంత్రి ఏమో ఢిల్లీకి వెళ్లాడు. కొంత మంది మేము సీఎం అవుతామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. నీ కుర్చీ ఎవరు లాగుతారో చూసుకో. మూసి ప్రాజెక్టు అభివృద్ధికి మేం అనుకూలం.. కానీ, మూసి సుందరీకరణ పేరిట కమిషన్ల కోసం పేదల ఇండ్లు కులగొడతామంటే మేము వ్యతిరేకం. కొండ పోచమ్మ సాగర్ నుండి మూసికి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారు. మీరు కొండ పోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుండి ఎందుకు మరుస్తున్నారు. 1100 కోట్లతో అయ్యే పనిని 7000 కోట్లకు కమిషన్ కోసం పెంచారు. గచ్చిబౌలిలో ప్రభుత్వం 500 ఎకరాలు కోర్టు కేసులో ప్రభుత్వం గెలిచింది. ఆ భూమిని మూసి బాధితులకు ఇవ్వండి. ఈ భూమిని అమ్ముకొని 10 వేల కోట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మల్లన్నసాగర్‌లో మేము నిర్వాసితులకు ఇచ్చిన నష్ట పరిహారం కంటే ఎక్కువ మూసి బాధితులకు ఇవ్వండి. మేము 250 గజాల్లో డబల్ బెడ్ రూం ఇల్లు ఇచ్చాం. ఉపాధి ఇచ్చాం. 18 ఏండ్లు నిండిన వారికి రూ.5 లక్షలు ఇచ్చాం. ఏక్ పోలీస్ అమలు చేయమంటే సస్పెండ్ చేయటం అన్యాయంఏక్ పోలీస్ అమలు చేస్తామని ఎన్నికల్లో రేవంత్ చెప్పలేదా? తనకు రక్షణ కల్పించే పోలీసులపై కూడా రేవంత్ కు నమ్మకం లేకుండా పోయింది తండ్రే తన పిల్లలను నమ్మనట్లు.. రేవంత్ తీరుంది –నిస్టేబుల్స్ సమస్యలు తెలుసుకునే సమయం లేదా? సీఎంకు? బాపూఘాట్ లో భారీ గాంధీ విగ్రహం పెడితే స్వాగతిస్తాం కేసీఆర్ పెట్టిన అంబేద్కర్ విగ్రహానికి దండం పెట్టడు.. ప్రజలు దర్శించుకునే అవకాశం ఇవ్వడు ఎగవేతల రేవంత్ రెడ్డి అన్నందుకు బేగంబజార్ లో నాపై కేసు పెట్టారు రేవంత్ రెడ్డి తప్పిదాల వలన.. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ డమాల్ అయింది నీకు ఫుట్ బాల్ ఒక్కటే వచ్చు.. నాకు క్రికెట్ మాత్రమే తెలుసు.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా... గోల్ కొట్టేది మేమే..వికెట్ తీసేది మేమే..ఈ లోపు హిట్ వికెట్ కాకుండా చూసుకో రేవంత్..నీ మంత్రులే నిన్ను ఔట్ చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు..మూసీ నుంచి వాడపల్లికి వరకు రేవంత్ తో పాదయాత్రకు రెడీ రేపా? ఎల్లుండా ? టైం చెప్తే కేటీఆర్, నేను.. ఇద్దరం వస్తాం గన్ మెన్లు లేకుండా.. రేవంత్ రెడ్డి మూసీపై పాదయాత్రకు రావాలి నన్ను డీల్ చేయటం సంగతి కాదు.. మెదటి రేవంత్ సొంత కుర్చీని కాపాడుకోవాలి రేవంత్ ను ఎలా డీల్ చేయాలో రాసి పెట్టుకుంటున్నాం అసెంబ్లీ సాక్షిగా, పూర్తి ఆధారాలతో రాష్ట్ర అప్పుల గురించి చెప్పిన. పాడిందే పాటరా పాచిపండ్ల దాసరా అన్నట్లుముఖ్యమంత్రి అవే అబద్దాలు చెబుతున్నడు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కోసం చేసిన అప్పు 4లక్షల 26వేల 499 కోట్లు మాత్రమే. కానీ గడిచిన పది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం పరిధిలో చేసిన అప్పు 51,188 కోట్లు. జులై 26 నాటికే 24,887 కోట్ల ఆఫ్ బడ్జెట్ బారోయింగ్తీసుకున్నట్లు అసెంబ్లీలనే చెప్పారు. తర్వాత టీఎస్ స్కాబ్, ఎన్ సీ డీసీ నుంచి మరో 5 వేల కోట్లు తీసుకున్నరు. ఇవి గాక ఇతర సంస్థల నుంచి మరో 2,3 వేల కోట్లు తీసుకున్నరు. ఇట్ల మొత్తం పది నెలల కాలంలోనే 85వేల కోట్ల దాకా అప్పు తీసుకున్నట్లు క్లియర్ గా ఉన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న బడ్జేటేతర రుణాల వివరాలను కాగ్ కే చెప్పలేదని కాగే తన సెప్టెంబర్ నివేదికలో చెప్పింది. అది 85వేల కోట్లా, లక్ష కోట్లా అనేది కాగ్ కు ప్రభుత్వం చెప్పాల్సి ఉన్నది. ఎందుకు చెప్పడం లేదు. ఎందుకు దాస్తున్నరు. తీసుకున్న రుణాలను ఏం చేస్తున్నరు.రేవంత్ బెదిరింపులకు ఎవరు భయపడరు కేటీఆర్ ప్రశ్నించే గొంతుక కేటీఆర్ పై పగపడుతున్నారు. అక్రమ కేసులు పెడుతున్నారు ఫార్ములా రేసింగ్ పై ఏసీబీ విచారణ చేయనివ్వండి, ఏమీ కేసులు పెడతారో చూస్తాం

# తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు







**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి** లోకాలను పీడిస్తున్న నరకాసుర వధ తరువాత ప్రజలంతా సంతోషాలతో ఇంటింటా దీపాలు వెలిగించుకుని ఆనందంగా జరుపుకునే పండుగ. దీపాన్ని వెలిగించడం అంటే మంన చుట్టూ ఉన్న చీకటిని పారదోలడమే.. తెలంగాణలో గత పదేళ్లుగా అలుమున్న అన్ని చీకట్లును 6 గ్యారెంటీలనే దీపాలను వెలిగించి.. ప్రతి ఇంటిలోనూ, ప్రతి కుటుంబంలోనూ సంక్షేమ వెలుగులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా వెలిగిస్తోంది. దీపావళి కానుకగా గూడు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం అందిచబోతోంది. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునేందుకు రూ. 5 లక్షలను ప్రభుత్వం అందిస్తోంది. సామాజిక న్యాయం సాధించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా కులగణనను ప్రజాప్రభుత్వం చేపడుతోంది. ఇందిర మహిళా డైరీతో మహళలను ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రజాప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ దీపావళి వేళ సిరుల తల్లి లక్ష్మీదేవి మనందరి ఇండ్లలోకి ప్రవేశించి.. మన జీవితాల్లో వెలుగులు వికసించాలని కోరుకుంటూ.. మరొక్కసారి మీకు, మీ కుటుంబ సభ్యులకు దిపావళి శుభాకాంక్షలు”

# ఎంపి ఈటలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్‌పల్లి, అక్టోబర్ 30, (నవభూమి ప్రతినిధి) :** దీపావళి పర్వదినం సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ని బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. ఆ లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, హిందూ బంధువులందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్, రఘు,కూకట్ పల్లి నాయకులు దుర్గా ప్రసాదరావు, ప్రశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కులగణనపై భాజపా,బిఆర్ఎస్‌లు స్పష్టమైన వైఖరిని వెల్లడించాలి- జాజుల శ్రీనివాస్ గౌడ్




**హైదరాబాద్, అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుండి చేపట్టబోయే కులగణనపై అన్ని పార్టీలు మద్దతు పలికినప్పటికి బిఆర్ఎస్,భాజపా పార్టీలు ఇప్పటివరకు తమ వైఖరిని వెల్లడించలేదని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి తక్షణమే తమ స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని, ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నవంబర్ 6న అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు "ఓ బీసీ మేలుకో నీ లెక్కలు తేల్చుకో"
అనే నినాదంతో అవగాహన యాత్రను చేపడతాము అన్నారు.దీనిలో భాగంగా నవంబర్ 3న అన్ని సంఘాలు, నాయకులు,అఖిలపక్షాలతో కలిసి విస్తృతస్థాయి సమావేశాన్ని హైదరాబాదులో నిర్వహిస్తున్నాము అన్నారు.ఈ సందర్భంగా తీగల ప్రదీప్ గౌడ్ ను జాతీయ అధికార ప్రతినిధిగా,బుర్ర సోమేశ్వర్ గౌడును రాష్ట్ర కార్యదర్శిగా నియమించి నియామక పత్రాలను అందించారు.

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: నయీామ్ ఖురేషి

**కొత్తగూడెం అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ చైర్మన్ నయీామ్ ఖురేషి నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.దీపాల మెరుపులతో లక్ష్మి పూజ ఆరాధనతో పరమ పవిత్రమైన ఈ దీపాల పండుగ అందరి జీవితంలో కొత్త వెలుగులు తీసుకూరావాలని, అంతులేని ఆనందం, సంపదలతో వర్ధిల్లాని దీపావళి పండుగ సురక్షితంగా జరుపుకోవాలని నయీామ్ ఖురేషి విజ్ఞప్తి చేశారు

# నందనవనం ఆక్రమణదారుల తొలగింపునకు ఆదేశం

- అర్హులకు న్యాయం చేయాలి
- రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**హైదరాబాద్ , అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి-** రంగారెడ్డి జిల్లా ఎల్. బి. నగర్ నియోజకవర్గం పరిధిలోని నందనవనంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన ఇండ్లను అక్రమంగా ఆక్రమించుకున్నవారిని తక్షణం ఖాళీ చేయించి అర్హులైన వారికి అందించాలని రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మంకాల్, నందనవనంలో ఉన్న ఇండ్ల సమస్య, కేటాయింపుపై అధికారులతో మంత్రిగారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ డి. దివ్య, ప్రస్తుత రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, గతంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన డాక్టర్ ఎస్. హరీష్, కె. శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమంగా ప్రభుత్వ ఇండ్లను ఆక్రమించుకున్నవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ఎలాంటి రాజకీయ వత్తిడులకు తలొంగ వద్దని అధికారులకు సూచించారు.నందనవనంలో జె ఎన్ యూ ఆర్ ఎం పథకం కింద ప్రభుత్వం నిర్మించిన ఇండ్ల కోసం 2019లో దరఖాస్తు చేసుకొని, లబ్దిదారుని వాటా చెల్లించిన వారి ఇండ్లను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకోవడం పట్ల మంత్రితీవ్రంగా స్పందించారు. బాధితులకు న్యాయం చేయాలని , అక్రమంగా ఆక్రమించుకున్న వారినుంచి ఇండ్లు స్వాధీనం చేసుకొని వారికి
కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు అధికారులను ఆదేశించారు. అలాగే మంకాల్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో ఉన్న న్యాయపరమైన సమస్యలను తక్షణం పరిష్కరించి, అర్హులైన వారికి కేటాయించాలని అధికారులకు సూచించారు. ఈ రెండు అంశాలపై పూర్తిస్థాయి నివేదికను తనకు అందించాలని, వీలైనంత త్వరితగతిన ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలకు అన్యాయం జరిగితే ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు. ప్రజావాణిలో గృహనిర్మాణానికి సంబంధించి వచ్చే ఫిర్యాదులను సచివాలయంలోని తన కార్యాలయానికి పంపించాలని నోడల్ అధికారికి దివ్యకు సూచించారు.వాటి పరిష్కారానికి తన కార్యాలయంలో ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగించడం జరుగుతుందన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపును ఈఆర్సి తిరస్కరించడంలో కీలకపాత్ర పోషించిన బిఆర్ఎస్

- గండిమైసమ్మలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 30: (నవభూమి ప్రతినిధి)** విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనను విద్యుత్ నియంత్రణ మండలిఈఆర్సీ)తిరస్కరించినందుకుగాను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆదేశాల మేరకు గండి మైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలను తినిపించుకుంటూ సంబురాలు నిర్వహించుకున్నారు.ఈ సంధర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయాలు పేద ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టకుండా ఉండాలే కానీ ప్రజలు ఎటు పోతే మాకేంటనేలా ఉండకూడదన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనల్లో భాగంగా దాదాపు 18,500 కోట్ల భారాన్ని ప్రజలపై మోపమంటూ విద్యుత్ నియంత్రణ మండలికి సిఫారసు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కానీ బిఆర్ఎస్ పార్టీ ఈ సిఫారసులను ప్రజాభిప్రాయ సేకరణలో తీవ్రంగా వ్యతిరేకించిందని, సామాన్యుడిపై మోయలేని భారాన్ని మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులను బిజెపి పార్టీ ఏ రోజు కూడా వ్యతిరేకించలేదని, పేద ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, పాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# కులగణనపై భాజపా,బిఆర్ఎస్ లు స్పష్టమైన వైఖరిని వెల్లడించాలి: జాజుల శ్రీనివాస్ గౌడ్




**హైదరాబాద్, అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుండి చేపట్టబోయే కులగణనపై అన్ని పార్టీలు మద్దతు పలికినప్పటికి బిఆర్ఎస్,భాజపా పార్టీలు ఇప్పటివరకు తమ వైఖరిని వెల్లడించలేదని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా విమర్శించింది. ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్,బిజెపి తక్షణమే తమ స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని, ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నవంబర్ 6న అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు "ఓ బీసీ మేలుకో నీ లెక్కలు తేల్చుకో" అనే నినాదంతో అవగాహన యాత్రను చేపడతాము అన్నారు.దీనిలో భాగంగా నవంబర్ 3న అన్ని సంఘాలు, నాయకులు,అఖిలపక్షాలతో కలిసి విస్తృతస్థాయి సమావేశాన్ని హైదరాబాదులో నిర్వహిస్తున్నాము అన్నారు.ఈ సందర్భంగా తీగల ప్రదీప్ గౌడ్ ను జాతీయ అధికార ప్రతినిధిగా,బుర్ర సోమేశ్వర్ గౌడును రాష్ట్ర కార్యదర్శిగా నియమించి నియామక పత్రాలను అందించారు.

## బాణసంచా దుకాణాల తనిఖీ






**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30 :** హలో హలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల సముదాయాలను అల్వా ల్ డి ప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ఫైర్ ఆఫీసర్ వెంకన్న తో కలిసి తనిఖీలు నిర్వహించి పలు సూచనలు తెలియపరిచారు. తప్పనిసరిగా ఫైర్ సిలిండర్ ఏర్పాటు చేసుకోవాలని , పోలీస్ శాఖ అధికారుల అనుమతి పొందాలని యజమానులకు తెలియపరిచారు .వారి వెంట మున్సిపల్ సిబ్బంది సానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్ పాల్గొన్నారు

## గార్లలో పంచాయతీ కార్మికుల ప్రదర్శన, ధర్నా

**గార్ల, నవభూమి, అక్టోబర్ 30:** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ తెలంగాణ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం గార్లలో ప్రదర్శన, ఎంపిడిఓ కార్యాలయంలో ఎదుట ధర్నా జరిగింది. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బయలు దేరిన ప్రదర్శన పురవీధుల గుండా మండల పరిషత్ కార్యాలయంలో వరకు కొనసాగింది. గత ఐదారు మాసాలుగా నిలిపిన వేతనాలు విడుదల చేయాలని,

# రోగులకు అన్నదాన కార్యక్రమం

■ డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎప్పటిలాగే మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రిలో 600 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం



**ఖైరతాబాద్, అక్టోబరు 30 (నవభూమి ప్రతినిధి),** అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు టీఎన్జీయూస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎప్పటిలాగే మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రిలో 600 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సంఘ అధ్యక్షులు పెద్దలు గౌరవనీయులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, సిటీ అధ్యక్షులు కే.శ్రీకాంత్, కేంద్ర సంఘ సభ్యులు బొలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఖాలేద్ అహ్మద్, పిఆర్ఓ మహమ్మద్ వహీద్ మరియు ఆసుపత్రి అధ్యక్షులు బి.శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియాతో మారం జగదీశ్వర్ మాట్లాడుతూ మనిషికి ఎంత డబ్బు ఉన్నా తిండి లేకుండా ఉండలేడని మరి ముఖ్యంగా మహమ్మారి క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స కొరకు దూర ప్రాంతాల నుంచి వస్తున్న నిరుపేద సహాయకులకు కీర్తిశేషులు తల్లిదండ్రుల పేరు మీద అన్నదాన కార్యక్రమం, అతి విలువైనది మరియు మహోత్తరమైన కార్యక్రమముగా భావిస్తున్నానని తెలిపారు. ఇంత చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న అసద్ అన్వార్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులకి శిరసు వంచి ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల, ప్రజాప్రతినిధుల స్వార్థం వల్ల అధికారుల బలి

■ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 30:(, నవభూమి ప్రతినిధి** బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి అధికార పార్టీ రాజకీయ నాయకుల, ప్రజా ప్రతినిధుల ఒత్తిడి వల్ల అధికారులు పనిచేస్తే నేడు అధికారులు జైలు పాలవడం ఘోరమని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ నేడు పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యక్రాంతం అయిందని దీనికి సహకరించకపోతే అధికారులను బెదిరించిన సందర్భాలు కూడా ఉన్నాయని అధికారులపై,జర్నలిస్టులపై దాడులు చేస్తే నాటి ప్రభుత్వ హయాంలో తూటుమంత్రంగా చర్యలు తీసుకోవడం వల్ల అధికారులు ప్రజాప్రతినిధుల,బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల మాటలు వినడం వల్ల మొన్న బాచుపల్ల ఏం ఆర్ ఓ,నిజాంపేట్ మునిసిపల్ కమిషనర్ తాజాగా సబ్ రిజిస్ట్రార్ జైలు పాలు అయ్యారని అన్నారు. అసలు సూత్రదారులు ఎవ్వరో అరెస్టు అయ్యిన అధికారులు ఇప్పటికైనా చెప్పకపోతే ఎప్పటికి అధికారుల పై మాయని మచ్చగా ఉంటుందని కావున సమాజంలో అధికారులు స్వేచ్ఛగా తమ బాధ్యతలు నిర్వహించాలంటే అసలు సూత్రదారుల పేర్లు చెప్పాలని సూచించారు. ఈ ప్రభుత్వంలో కూడా అనేక చోట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెపితే ఏదైనా జరుగుతుంది,అధికారి వింటారు అనే బావన ప్రజల్లో ఏర్పడిందని కావున అధికారులు నిష్పక్ష పాతంగా వ్యవహరించకపోతే వాళ్లకు కూడా ఏదో ఒక రోజు జైలు పాలయే ప్రమాదం ఉంది కాబట్టి వారి విధులను స్వేచ్ఛగా నిర్వహించాలని కోరారు.పోలీస్ అధికారులకు, ఇంటలిజెన్స్ వ్యవస్థకు ఇక్కడ జరిగిన కబ్జా బాగోతలు అన్ని తెలుసు గత ప్రభుత్వంలో జరిగిన కబ్జా బాగోతల పై పై అధికారులకు మరోసారి రిపోర్ట్ ఇచ్చి కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని రక్షించి పేద ప్రజలకు ఉపయోగపడేలా చెయ్యాలని సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరిగిన భూకబ్జాల పై సీబీఐ తో విచారణ సిపిఐ పార్ట్ ఆధ్వర్యంలో కోరుతామని అన్నారు.ప్రభుత్వాలు మారినా విధానాలు మారకపోతే మొత్తం పౌర సమాజానికే ప్రమాదం ఉండని కావున కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించకుండా అసలు సమస్య భూసమస్యను పరిష్కరించాలని దీని పై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు గారితో కలిసి సీఎం దృష్టికి తీసికెళ్లామన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడితోనే విద్యుత్ బిల్లుల పెంపు నిర్ణయం వెనక్కి

■ కంటోన్మెంట్లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 30:** బి ఆర్ఎస్ పార్టీ వొత్తిడికి తలొగ్గి విధ్యుత్ ఛార్జ్ పెంపు నిర్ణయం వెనక్కి తీసుకున్న సందర్బంగా కంటోన్మెంట్ అన్న నగర్ చౌరస్తా వద్దా మాజీ బోయిన్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీ ఏ న్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ బోర్డు మెంబెర్ అనిత ప్రభాకర్ తో కలిసి సంబరాలు చేసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గం నాయకులు. ఈ సందర్బంగా టీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విధ్యుత్ చార్జలు పెంచుతే ఉద్యమిస్తాము అని హెచ్చరించడంతో ప్రభుత్వం దిగిరాక తప్పని పరిస్థితి ఏర్పడిందని అదే విధంగా రాబోయే రోజుల్లో హైడ్రా కివ్యతిరేకంగా పోరాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో అనిత ప్రభాకర్, కుమార్ ముదిరాజ్, పనసా సంతోష్,దేవులపల్లి శ్రీనివాస్, జి ఎస్ ధనరాజ్,నర్సింహా, శ్యామరెడ్డి, అబ్దుల్, వాహబ్, అజ్జుబాయ్, శ్రీను, ధనంజయ్, ప్రకాష్, చిన్న,రాకేష్, శేఖర్, బాబు, ప్రకాష్, అశోక్ పాల్గొన్నారు

# జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ





**మేడ్చల్-నవభూమి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.టి. రఘునాథ్ స్వామి కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అకస్మికంగా నిర్వహించారు. ఈ టానికిలో డా. స్వామి అన్ని రికార్డులను పరిశీలించి, తెలంగాణ డయాగ్నస్టిక్ మినీ హబ్‌లో ఎక్స్-రే, ఈ సి జి, యు ఎస్ జి (అల్ట్రాసౌండ్) సేవలను సమీక్షించారు. యు ఎస్ జి స్కానింగ్ కోసం, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల కోసం (ఎ ఎన్ సి), అధిక సంఖ్యలో రాకపోకలను దృష్టిలో ఉంచుకుని, డా. స్వామి మినీ హబ్ మేనేజర్ కి బ్యాచ్ వారీగా అపాయింట్‌మెంట్లు ఇవ్వాలని సూచించారు. ఈ విధానం టి డి మినీ హబ్‌లో రద్దీ తగ్గించి, రోగులకు మరింత సులభంగా సమర్థవంతంగా సేవలను అందించడానికి తోడ్పడుతుంది అని ఆదేశించారు. జనాభా ఆరోగ్యానికి మెరుగైన సేవలు అందించడంలో ఆరోగ్యశాఖ కట్టుబడి ఉన్నదని డా. రఘునాథ్ స్వామి పునరుద్ఘాటించారు.

# జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, గౌతమ్.



**మేడ్చల్-నవభూమి :** దీపావళి పండుగను పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ గౌతమ్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి అజ్ఞానపు చీకట్లను తొలగించి విజ్ఞానాన్ని వెలిగించాలని, అందరి జీవితాలలో క్రొత్త ఉత్తేజాన్ని నింపాలని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ టపాసులను కాల్చుకోవాలని ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రెజొనెన్స్ శ్రీనగర్‌లో దీపావళి వేడుకలు

**ఖమ్మం, నవభూమి అక్టోబర్ 30:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్లో దీపావళి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రకరకాల ఆకారాలలో దీపాలను వెలిగించి కండ్లు మిరుమిట్లు గొలిపే విధంగా రంగు రంగుల కాంతివంతమైన కాకరవత్తులను వెలిగించి ఒక రోజు ముందుగానే దీపావళికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ దీపావళి పండుగను కాలుష్యరహితంగా, పర్యావరణ హితంగా జరుపుకోవాలని తారాజువ్వలాగా ఆకాశమే హద్దుగా అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటూ మీ భవిష్యత్తు అంతా దీపావళి వెలుగుల మాదిరి ప్రకాశవంతం కావడానికి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రణాళిక బద్ధంగా పనిచేస్తుందని ప్రత్యేకంగా తెలియచేసారు. దీపావళి ప్రత్యేకతను తెలియచేస్తూ చెడుపై మంచి విజయానికి చిహ్నంగా దీపావళిని జరుపుకుంటారని అందరి జీవితాలలో అంధకారం తొలిగి వెలుగులు నిండాల..

## సిఎం రేవంత్ రెడ్డి కాలి గోటికి సరిపోవు కౌశిక్ రెడ్డీ..

# ఎమ్మెల్సీ వెంకట్ బల్మూర్ ఎద్దేవా

**ఖైరతాబాద్ ,అక్టోబరు 30( నవభూమి ప్రతినిధి),** గాంధీభవన్ మీడియా సమావేశంలో బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి కాలి గోటికి సరిపోవు కౌశిక్ రెడ్డి.. అనిల్ యాదవ్ అన్న కి చెప్తా సదర్ కి ఈ ఆంబోతు(కౌశిక్ రెడ్డి )నీ తీసుకెళ్ళమని అని అన్నారు బి ఆర్ ఏస్ ఆంబోతు కౌశిక్ రెడ్డి ఏది పడితే అది మాట్లాడుతుంది. కొకైన్ పాజిటివ్ ఎవరికి వచ్చింది పార్టీ ఎక్కడ జరిగింది ఎవరెవరు పార్టీ లో ఉన్నారని చెప్పకుండా ఇష్యు ను ఎందుకు డైవర్ట్ చేస్తున్నారు.

కేటీఆర్ ఫ్రెండ్స్ దగ్గర మిత్రులు డ్రగ్స్ తీసుకుంటారు..

కాబట్టి మాకు కేటీఆర్ మీద డ్రగ్స్ తీసుకుంటారని అనుమానం ఉంది దాన్ని నివృత్తి చేయడం లేదు.

విజయ్ మద్దూరి మాకు దగ్గర అని కేటీఆర్ చెప్పారు.. విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది కాబట్టి కేటీఆర్ ఎందుకు సమాధానం చెప్పడం లేదు. పదేండ్లు నేను చేసిన పనిని, ఉద్యమాలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ నాకు ఎమ్మెల్సీ ఇచ్చింది..ప్రజల సమస్యల మీద నేను పోరాటం చేసినందుకు అప్పటి మీ ప్రభుత్వం నా మీద 88 కేస్ లు పెట్టింది.ఇది నా చరిత్ర నీ చరిత్ర ఎంటిదో నేను చెప్పాలా. నీకు డి సీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని నీకు మద్దతు ఇచ్చింది బలమూరి వెంకట్. నీకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే 50,000 ఓట్లు వచ్చాయికాంగ్రెస్ పార్టీ విషయాలు లీక్ చేసావు.. నీకు ఎమ్మెల్సీ పదవీ ఎలా వచ్చింది ఇక్కడ విషయాలు అక్కడ లీకు లు ఇచ్చినందుకు నీకు ఎమ్మెల్సీ పదవీ వచ్చింది.తెలంగాణ ఉద్యమ కారుల మీద




రాళ్ళు రువ్విన నీకు బీ ఆర్ ఎస్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది.కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇక్కడ విన్న విషయాలు అన్నీ పక్క పార్టీకి లీక్ చేసిన వాడివి నువ్వు. మీ పదేండ్ల పాలన మీద..మా పది నెలల పాలన మీద నేను చర్చ కు రెడీ.కేటీఆర్ కు నిజంగా డ్రగ్స్ తీసుకోవడం అలవాటు లేకపోతే డ్రగ్స్ శాంపిల్ టెస్ట్ చేయించుకోవాలి కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారా లేదా అనేది నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది.అరేయ్ కౌశిక్ ముందు నియోజక వర్గ సమస్యలు ముందు పరిష్కారం చెయ్. మేము అపోలో హాస్పిటల్ కు వచ్చి శాంపిల్ ఇచ్చాముమీరు కూడా శాంపిల్ ఇవ్వండి రిపోర్ట్ జనాల ముందు బయట పెట్టండి. కౌశిక్ నోరు అదుపులో పెట్టుకో లేదంటే బయట తిరిగే పరిస్థితి ఉండదు. ఈ.కార్యక్రమాల్లో తదితరుల పాల్గొన్నారు

## చారిత్రక బాధ్యతలో

# ఉపాధ్యాయులను భాగస్వాములను చేస్తున్నాం



**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి** సర్వే కోసం ఉపాధ్యాయ సంఘాల సూచనలు ఆచరణలో పెడతాం ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చారిత్రాత్మక కుల గణన సర్వేలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్లతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు, సర్వే ప్రాధాన్యత, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనను డిప్యూటీ సీఎం వివరించారు. ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తుంది, ఈ దేశ వనరులు అందరికీ సమానంగా పంచాలి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఎన్నికల సభలో మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ తోపాటు మేమంతా స్పష్టం చేశాం. అనుకున్న మేరకు అధికారంలోకి వచ్చాం. ఎన్నికల హామీలు అమలులో భాగంగా కుల గణన చేపట్టాలని నిర్ణయించాం. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ నిర్ణయించి మీ ఆలోచనలను తెలుసుకోవాలని కోరారు. ఆ మేరకు ఉపాధ్యాయ సంఘాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయానికి ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. సామాజిక స్పృహ కలిగిన వారు, గురుతర బాధ్యత ఎరిగిన వారు ఉపాధ్యాయులని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరినట్టు ఉదయం వేళల్లో సర్వే నిర్వహించడం, సెప్టెంబర్ 9 నుంచి 15 వరకు వరుస సెలవుల మధ్య సర్వే చేపట్టడం, సెలవు రోజుల్లో సర్వే విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు పరిహారంతో కూడిన సెలవులు (%ఎఎశ్రీ%) మంజూరు చేయడం, సర్వేకు సంబంధించి సమాజంలో విస్తృత ప్రచారం చేయాలని ఇచ్చిన సూచనలు అన్నిటిని ఆచరణలో పెడతామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే విధుల్లోకి వెళ్లే ఉపాధ్యాయ, ఉద్యోగ లోకానికి సమాజం పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతుందని తెలిపారు. అద్భుతమైన సమాజాన్ని తెలంగాణలో నిర్మించేందుకు ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి నడవాలని కోరారు. సోషియో, ఎకనామిక్ ఎడ్యుకేషన్, పొలిటికల్ ఎంప్లాయిమెంట్ రంగాల్లో ఎవరెవరు ఎక్కడెక్కడ ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకునేందుకు సర్వే ఉపయోగపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

గతంలో మేము చేపట్టిన సకల జనుల సర్వే ఎటు పోయిందో ఎవరికి తెలియదని, ప్రస్తుత ప్రభుత్వం కోరుకున్న విధంగా సర్వే చేయడానికి ఉపాధ్యాయ లోకం సంపూర్ణంగా సిద్ధంగా ఉందని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌకతలి తెలిపారు. ఉపాధ్యాయులు అయితేనే సర్వే బాగా చేస్తారని నమ్మకం మాపై ఉంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు అని పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి తెలిపారు. సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులకు పరిహారంతో కూడిన సెలవును మంజూరు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. సర్వేలో పాల్గొని ఉపాధ్యాయులకు స్పెషల్ తోపాటు, ఇన్సెంటివ్ ఇవ్వాలని డిటిఎఫ్ అధ్యక్షుడు లింగారెడ్డి కోరారు. ఆదివాసి ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 12 ఏళ్లు కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే సమావేశాలకు ఆహ్వానించి గౌరవిస్తున్నందుకు ధన్యవాదాలు అని ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి తెలిపారు. ఎన్నికలు, జన గణన వంటి కీలక కార్యక్రమాలు ఉపాధ్యాయులు లేకుండా పూర్తి కావని, కుల గణన సర్వేలోనూ సంపూర్ణంగా సహకరిస్తామని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసేవి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సందర్భంలోనూ మమ్ములను పిలిపించి మాట్లాడుకుని మా అభిప్రాయాలు తెలుసుకుంటుందని మోడల్ స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అభినందించారు. ఎవరి జనాభా ఎంత ఉందో, ఎక్కడ ఉన్నారో సరిగా లెక్కలు లేవు కాంగ్రెస్ ప్రభుత్వం కూల గణనాథ ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నం చేయడం సంతోషకరమైన విషయమని ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు జాజుల వెంకటేశ్వరరావు తెలిపారు. సమావేశంలో మొత్తం 13 ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశంలో పాల్గొని వారి అభిప్రాయాలు తెలియజేశారు.



# సంక్షేమ సంఘాలకు సహాయ సహకారాలు అందిస్తా : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 30:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు ఈరోజు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇంఛార్జ్ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి కాలనీలు బస్తీలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యేకి అందజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్, పలువురు నాయకులు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు .

## ఎంపీ వద్దిరాజు దీపావళి వేడుకలు

**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన కుమారుడు,మనుమరాలుతో కలిసి దీపావళి వేడుకలలో పాల్గొన్నారు, దీపావళి పర్వదినం సందర్భంగా ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో బుధవారం సాయంత్రం వేడుకలు ప్రారంభించారు ఎంపీ వద్దిరాజు తన కుమారుడు నిఖిల్ చంద్ర, మనుమరాలుతో కలిసి సరదాగా చిచ్చుబుడ్లు కాల్చారు, మనుమరాలు సహాశ్రికను ఉత్సాహపర్చారు









# తెలంగాణ బీసీ కమిషన్ బహిరంగ విచారణ

**హైదరాబాద్, అక్టోబర్ 30, నవభూమి** ప్రతినిధి తెలంగాణ బీసీ కమిషన్ బహిరంగ విచారణ మూడవ రోజులో భాగంగా ఈరోజు సంగారెడ్డి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం పదిగంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు జరిగింది.

ఇందులో దాదాపుగా ఎనిమిది వందల మంది వరకు పాల్గొనడం జరిగింది. ప్రజలు, వివిధ కుల సంఘాలు, రాజకీయ నాయకులు తమ తమ దరఖాస్తులను సమర్పించడం జరిగింది.

**జిల్లాల వారిగా అందిన దరఖాస్తులు..**

సంగారెడ్డి: 65, మెదక్: 26,సిద్దిపేట: 5మొత్తం 96 వినతులు, సలహాలు, సూచనలు అఫిడవిట్ రూపంలో కమిషన్ కి సమర్పించడం జరిగింది. ఈ వినతులలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ఏ, బి, సి, డి, ఇ గ్రూపుల వారీగా రిజర్వేషన్లను కల్పించాలని, మొత్తంగా బీసీ లకు జనాభా దామాషాలో రిజర్వేషన్లు కల్పించాలని విన్నవించడం జరిగింది. కొన్ని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం లేనందు వారికి అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లతో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులు తమ సమస్యలను, వెనుకబాటుతనాన్ని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. నేటి బహిరంగ విచారణ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్, సభ్యులు, రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ , బాలలక్ష్మీ రంగు, స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి సతీష్ కుమార్ లతో పాటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ బీసీ వెల్ఫేర్ అధికారి జగదీశ్, సిద్దిపేట జిల్లా అధికారులు అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీబీసీడీఓ షేక్ అహ్మద్, మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్,





డిబిసిడిఓ నాగరాజు గౌడ్ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది. బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ మీడియా సమావేశం లో నేటి పబ్లిక్ హియరింగ్ వివరాలను వెల్లడించారు. ఇంకా తమ తమ వినతులను సమర్పించాలనుకున్నవారు కమిషన్ కార్యాలయానికి నేరుగా గాని లేదా పోస్టులో గాని పంపవచ్చని తెలుపడం జరిగింది. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం ముగించుకుని బీసీ కమిషన్ హైదరాబాద్ కు బయలుదేరి వెళ్ళారు. తిరిగి శుక్రవారం రోజున కరీంనగర్ లో బహిరంగ విచారణ చేపట్టడం జరుగుతుంది.


## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు దీక్షిత ఎంపిక

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 30:** మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని స్కూల్ గేమ్స్ బాలికల కబాడీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.

# తాళి పేరు ప్రాజెక్టు అదనపు గేట్లను తక్షణమే ఓపెనింగ్ చేయాలి

■ **తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ డిమాండ్**

**చర్ల అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఉన్నటువంటి తాలి పేరు ప్రాజెక్టుకు కుడి కాలవకు ఉన్నటువంటి అదనపు మూడు గేట్లు వెంటనే ఓపెన్ చేసి చివరి భూముల వరకు నీళ్లు అందించాలని తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు యలమంచిలి వంశీకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు తాలి పేరు ఈఈ రాంప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. జపాన్ నిధులతో ప్రారంభించిన తాళి పేరు కుడి కాలువ గేట్లు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. దశాబ్దాలైన సమస్యలు పరిష్కారం చేయడం లేదని అదేవిధంగా మరమ్మత్తులు పూర్తి చేసి తాళి పేరు ఆయకట్టుకు సంబంధించినటువంటి చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, చర్ల మండల సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు. ఆ సందర్భంగా తాలు పేరు ఈఈ



రాంప్రసాద్ మాట్లాడుతూ త్వరలోనే పనులు మొదలు పెడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల రైతు సంఘం అధ్యక్షులు సోది నారాయణ, దుమ్ముగూడెం మండల రైతు సంఘం నాయకులు బుల్లి సత్యనారాయణ, సిపిఎం మండల నాయకులు దొడ్డి హరినాధ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంత వరకూ పోరాడుతాం

■ **ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాం చరణ్**

**పాల్వంచ అక్టోబర్ 30 నవభూమి ప్రతినిధి:** స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంత వరకు పోరాడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాం చరణ్ అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల గిర్దావర్ రవికుమార్ విద్యారంగ సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్, పారా మెడికల్ కళాశాల యాజమాన్యాలు కళాశాల బంద్ చేసి ఆందోళన చేస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. పేద మధ్యతరగత విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని, పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ రాలేదు ఫీజ రియంబర్స్మెంట్ రాలేదు ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పేసి యాజమాన్యాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థులకు ఇబ్బందులు పెట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి కుటుంబాల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, లేని పక్షంలో




భారత విద్యార్థి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడ గట్టి బలమైన ఉద్యమాలు నిర్మించి, ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మందా నాగకృష్ణ, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల నాయకులు నాగబాబు, అఖిల్, సమీర, సుభద్ర, లక్ష్మి ప్రసన్న, సుమంత్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.